జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
గురువారం
04 12 2025
సంపుటి 1 సంచిక 14
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195



**1922:** ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జననం. (మ.1974)



చరిత్రలో ఈ రోజు

1829: బెంగాల్ ప్రెసిడెన్సీలో సతీ సహగమన దురాచారాన్ని నిషేధించారు.

1910: ప్రసిద్ధ రాజనీతివేత్త, రచయిత, స్వాతంత్ర సమరయోధుడు, 8వ భారత రాష్ట్రపతి రామస్వామి వెంకట్రామన్ జననం (మ. 2009)

1919: భారతదేశ 13వ ప్రధానమంత్రి, దౌత్యవేత్త ఐ.కె.గుజ్రాల్ జననం (మ. 2012)

1977: భారత క్రికెటర్ అజిత్ అగార్కర్ జననం

1936: అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఏర్పడింది

1981: తెలుగు సినిమా నటి, రూపదర్శి, కాస్ట్యూం డిజైనర్ రేణూ దేశాయ్ జనన



### జిల్లాను సర్వనాశనం చేయడానికి సంకల్పించిన కాంగ్రెస్: మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

తుర్కయంజాల్ , ఆదిభట్ల మున్సిపాలిటీలు చార్మినార్ జోన్ లో కలపడం దుర్మార్గం. తుగ్లక్ నిర్ణయాలను తిప్పికొట్టేలా ప్రజా ఉద్యమం

2



### నా మాటలు వక్రీకరించారు :సీఎం రేవంత్ రెడ్డి

ఉత్తర భారతదేశంలో బీజేపీ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషంగా ఉందని సీఎం అన్నారు.

2



### నా కొడుకు జయంతి, వర్ధంతిలకు అడ్డుపడుతున్నారు

శ్రీకాంత్ చారి పదహారోవ వర్ధంతి రోజు శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీ జిల్లా మంత్రులపై , స్థానిక ఎమ్మెల్యే పై సంచలన కామెంట్ చేశారు

2



# పీఎం మోదీకి ఆహ్వాన పత్రిక

## రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం

**దశ, హైద్రాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 8, 9 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు.


ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి ఢిల్లీ పార్లమెంట్ భవన్ ప్రధానమంత్రి కార్యాలయంలో మోదీ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్దేశిత వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు

మిగతా 2వ పేజీలో

# టీచర్లకు ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్



ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమయపాలన, హాజరుపై విద్యాశాఖ కఠిన చర్యలు చేపట్టింది. ముఖ గుర్తింపు హాజరు విధానం అమలుతో పాటు, నెల రోజుల పాటు సెలవు లేకుండా గైర్హాజరైన వారిని శాశ్వతంగా తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. దీర్ఘకాలికంగా విధులకు హాజరు కాని వారిపైనా చర్యలు తీసుకోనున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో కొందరు ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం, ఇష్టానుసారంగా సెలవులు పెట్టడంపై పాఠశాల విద్యాశాఖ కఠిన చర్యలకు ఉపక్రమించింది. ముఖ గుర్తింపు హాజరు విధానం అమలులోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయుల హాజరు, అనధికారిక గైర్హాజరు వివరాలపై విద్యాశాఖ దృష్టి సారించింది.



**ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమయపాలన, హాజరుపై విద్యాశాఖ కఠిన చర్యలు**

**నెల రోజుల పాటు సెలవు లేకుండా గైర్హాజరైన వారిని శాశ్వతంగా తొలగించాలని ఆదేశాలు**

**దశ, హైదరాబాద్:**

పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ సోమవారం డీఈవోలతో ఆన్‌లైన్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఒక ఉపాధ్యాయుడు అధికారికగా సెలవు పత్రం ఇవ్వకుండా, చెప్పా పెట్టకుండా నెల రోజులపాటు విధులకు గైర్హాజరైతే వారిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలి అని డీఈవోలకు సూచించారు.వాస్తవానికి ఒక్క రోజు అనధికార గైర్హాజరుపైనా చర్యలు తీసుకోవచ్చు. అయినప్పటికీ ఉపాధ్యాయులు అనారోగ్యం లేదా ప్రమాదం వంటి

మిగతా 2 లో

## ప్రీఇన్‌స్టాలేషన్ తప్పనిసరికాదు..

■ సంచార్ సాథీపై వెనక్కి తగ్గిన కేంద్రం


**దశ, న్యూ ఢిల్లీ:**

అన్ని మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్ ని తప్పనిసరిగా ముందుగానే ఇన్‌స్టాల్ చేయాలంటూ మొబైల్ ఫోన్ తయారీ కంపెనీలకు జారీచేసిన ఆదేశాలపై కేంద్రం వెనక్కు తగ్గింది. మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్ ప్రీఇన్‌స్టాలేషన్ తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేసింది.కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులపై సెల్‌ఫోన్ కంపెనీలతోపాటు నిపుణుల నుంచి వ్యక్తిగత గోప్యతకు సంబంధించి తీవ్ర ఆందోళనలు, ప్రభుత్వ నిఘా ఉంటుందన్న భయాందోళనలు వ్యక్తమైన విషయం తెలిసిందే. కేంద్రం నిర్ణయాన్ని విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దేశ పౌరులపై నిఘా పెట్టేందుకే ఈ యాప్ తెస్తోందని ఆరోపించాయి. ఇది ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశాయి. విపక్షాల విమర్శల నేపథ్యంలో సంచార్ సాథీ యాప్ ప్రీఇన్‌స్టాలేషన్ తప్పనిసరికాదని స్పష్టం చేసింది.సంచార్ సాథీ యాప్‌పై కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఇప్పటికే

మిగతా 2వ పేజీలో

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు


**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని.**



**దశ, హైద్రాబాద్ :** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్,

మిగతా 2 లో

## జీహెచ్‌ఎంసీ విస్తరణ ప్రక్రియ పూర్తి




**దశ, హైద్రాబాద్ :** జీహెచ్‌ఎంసీ విస్తరణ ప్రక్రియ పూర్తి అయింది. జీహెచ్‌ఎంసీ విస్తరణపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు జీహెచ్‌ఎంసీలో విలీనం చేసినట్లు ఉత్తర్వులు ఇచ్చింది. నిన్నటి నుంచి అమల్లోకి వచ్చినట్లు నోటిఫికేషన్ జారీ చేసింది. విలీనమైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రికార్డుల స్వాధీనానికి ఉత్తర్వులు జారీ చేసింది. రికార్డులు స్వాధీనం చేసుకునే బాధ్యత డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లకు అప్పగించింది.




### ఏకాగ్రం ఇంటర్నేషనల్ ఓపెన్ రాపిడ్ చెస్

# టోర్నమెంట్ పోటీలు

**అంతర్జాతీయ చదరంగ పోటీలకు వేదిక కానున్న హైదరాబాద్ మహానగరం**

**ఈనెల 20 నుంచి 2రోజులపాటు జరగనున్న పోటీలు**

**హైటెక్స్‌లో జరగనున్న ఏకాగ్రం ఇంటర్నేషనల్ ఓపెన్ రాపిడ్ చదరంగం టోర్నమెంట్ పోటీలు**

2వ పేజీలో


# నా బార్డ్ నిధులతో గోదాములు

## కొత్తగా 26 గోదాములను నిర్మించేందుకు రాష్ట్ర సర్కారు ఏర్పాట్లు

**దశ, హైదరాబాద్**

తెలంగాణలో మూడేళ్లలో ధాన్యం ఉత్పత్తి మూడు రెట్లు పెరిగినప్పటికీ వాటిని నిల్వ చేసేందుకు అవసరమైన మేరకు గోదాములు లేవు. దీంతో కొత్తగా 26 గోదాములను నిర్మించేందుకు రాష్ట్ర సర్కారు ఏర్పాట్లు చేస్తోంది.వీటిలో 12 గోడౌన్లను ప్రభుత్వ నిధులతో, మరో 14 గోదాములను నాబార్డు నిధులతో నిర్మిస్తుంది. వీటి కోసం రూ.295.68 కోట్లు ఖర్చుచేస్తుంది. 2.91 లక్షల టన్నుల స్టోరేజీతో గోదాముల నిర్మాణం జరగనుంది. వేర్ హౌజింగ్ శాఖ ఆధ్వర్యంలో 12 గోదాములను, 1.51 లక్షల టన్నుల స్టోరేజీ సామర్థ్యంతో నిర్మిస్తారు.

మిగతా 2వ పేజీలో





## కడ్తాల్ లో ప్రమాదం.. మంటల్లో పూర్తిగా దగ్ధమైన కారు

❖ కారులో ప్రయాణిస్తున్న నలుగురు సురక్షితం

**దశ, కడ్తాల్:** రంగారెడ్డి జిల్లాలోని కడ్తాల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారులో ఇవాళ ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మక్తమాదారం గేటు వద్దకు రాగానే ఆ ప్రమాదం జరిగింది. సడెన్‌గా మంటలు వ్యాపించడంతో ఆ కారులో ప్రయాణిస్తున్న నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. మంటల్లో కారు పూర్తిగా దగ్ధమైంది. తలకొండపల్లి మండలంలోని వెంటాపూర్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న సమయంలో కారు అగ్నిప్రమాదానికి గురైంది. అయితే దాంట్లో ఉన్న ప్రయాణికులు అప్రమత్తం కావడంతో.. పెను ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆ కారులో యువకులు ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు. ఈ ప్రమాదం పట్ల ఎవరూ ఫిర్యాదు చేయలేదని స్థానిక పోలీసులు వెల్లడించారు.

### ఏకాగ్రం ఇంటర్నేషనల్ ఓపెన్ రాపిడ్ చెస్


## టోర్నమెంట్ పోటీలు

**దశ, హైదరాబాద్:** అంతర్జాతీయ చదరంగం పోటీలకు భాగ్యనగరం వేదిక అయింది హైదరాబాద్ హైటెక్స్ లో ఈనెల 20 నుంచి రెండు రోజులపాటు జరగనున్న ఏకాగ్రం ఇంటర్నేషనల్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ పోటీలకు సంబంధించిన పోస్టర్ చెస్ టోర్నమెంట్ వైస్ చైర్మన్ షరీఫ్ , నిర్వాహకులు గిరీష్ రెడ్డి తెలిపారు. చదరంగంలో విశ్వ విజేతలను అందించడమే లక్ష్యంగా ఏకాగ్ర చెస్ అకాడమీ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా ఈ టోర్నమెంట్ కు భారీ మొత్తంలో 22 లక్షల 22వేల 222 రూపాయల ప్రైజ్ మనీని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ కు జాతీయ అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. నాలుగు సంవత్సరాల వయస్సు వారి నుండి ఎంత ఏజ్ ఉన్న వారు సైతం పోటీల్లో పాల్గొనవచ్చు అన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

### జిల్లాను సర్వనాశనం చేయడానికి

## సంకల్పించిన కాంగ్రెస్

- జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- తుర్కయంజాల్ , ఆదిభట్ల మున్సిపాలిటీలు చార్మినార్ జోన్ లో కలపడం దుర్మార్గం.
- తుగ్లక్ నిర్ణయాలను తిప్పికొట్టేలా ప్రజా ఉద్యమం .



**దశ, ఇబ్రహీంపట్నం:** రంగారెడ్డి జిల్లాను సర్వనాశనం చేయడానికి కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. శివారు మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో విలీనం చేయరాదని ఒకవైపు జిల్లా ప్రజలు ఉద్యమిస్తుంటే దానికి విరుద్ధంగా ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు వెలువరించడాన్ని ఆయన తప్పుబట్టారు. అదికూడా తుర్కయంజాల్ , ఆదిభట్ల మున్సిపాలిటీలను ఏకంగా చార్మినార్ జోన్ పరిధిలోకి చేర్చడం తలతిక్క చర్య అని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా ఆస్తుల మీద , ఆదాయం మీద కన్నేసిన ప్రభుత్వ పెద్దలు జిల్లా ప్రజల భవిష్యత్తు గురించి ఏమాత్రం ఆలోచించడం లేదని ఆరోపించారు. తుక్కుగూడ మున్సిపాలిటీని ఎల్బీనగర్ జోన్ లో చేర్చి ,దానికి సమీపంలో ఉన్న తుర్కయంజాల్ , ఆదిభట్ల మున్సిపాలిటీలను చార్మినార్ లో కలపడం తుగ్లక్ పాలనకు నిదర్శనమని దుయ్యబట్టారు. జిల్లా అస్థిత్వాన్ని దెబ్బతీయడానికి , జిల్లా ప్రజల మీద కక్ష తీర్చుకోవడానికి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే అస్తవ్యస్త నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని లేదంటే తీవ్రంగా ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు.

## ప్రీఇన్‌స్టాలేషన్ తప్పనిసరికాదు..

**మొదటి పేజీ తరువాయి**

స్పష్టతనిచ్చిన విషయం తెలిసిందే. సంచార్ సాథీ యాప్ యాక్టివేట్ చేసుకోవడం కేవలం ఐచ్ఛికం మాత్రమేనని, ఇది తప్పనిసరి కాదని ఆయన ప్రకటించారు. అంతేగాక ఈ యాప్‌ని ఎవరైనా తొలగించుకోవచ్చని కూడా ఆయన వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తయారుచేసిన ఈ సైబర్ సెక్యూరిటీ యాప్ ఎటువంటి నిఘా పెట్టడం కాని కాల్ మానిటరింగ్ కాని చేయబోదని స్పష్టం చేశారు. అంతేకాదు సంచార్ సాథీ సేఫ్టీ యాప్‌తో స్నూపింగ్ జరగదని కూడా స్పష్టం చేశారు. సైబర్‌సెక్యూర్టీ యాప్‌ను కొత్త డివైస్‌లను ప్రీలోడ్ చేయాలని స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు కేంద్రం ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో వస్తున్న ఆరోపణలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. ప్రజల రక్షణ కోసమే ఆ యాప్‌ను తయారు చేసినట్లు ఆయన వెల్లడించారు. లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

### పంచాయతీ ఎన్నికల నిర్వహణకు

## కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి**

ఎస్పీ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రమేష్,అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు.



నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల పై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ టేకింగ్ తీసుకోవాలని, సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని, ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

# రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రధానమంత్రి కి ఆహ్వాన పత్రిక

**మొదటి పేజీ తరువాయి**

అనుగుణంగా, తనవంతుగా తెలంగాణ దేశ ఆర్థిక ప్రగతిలో తోడ్పాటును అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రైజింగ్ 2047 దార్శనిక పత్రం రూపొందించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని సమగ్రమైన ప్రణాళికలతో రోడ్ మ్యాప్‌ను రూపొందించినట్లు చెప్పారు.
వివిధ రంగాల్లో నిష్ణాతులు, నిపుణులు, నీతి ఆయోగ్ సలహా సూచనలను క్రోడీకరించి మేధోమథనం అనంతరం విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్టు చెప్పారు.
తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా ఫలితాలు సాధించడంలో, అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రధానమంత్రి ని కోరారు.హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మొత్తం 162.5 కిలోమీటర్ల పొడవునా విస్తరించే ప్రతిపాదనలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సమర్పించిందని, రూ.43,848 వేలకోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్గా చేపట్టేందుకు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి కేబినేట్ ఆమోదంతో పాటు ఆర్థిక పరమైన అనుమతులు, అలాగే దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు.రీజనల్ రింగ్ రోడ్డు వెంట ప్రతిపాదనల్లో ఉన్న రీజనల్ రింగ్ రైలు





ప్రాజెక్టును వీలైనంత తొందరగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా మచిలీపట్నం పోర్ట్ వరకు 12 లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే, హైదరాబాద్ నుంచి బెంగుళూరు హై స్పీడ్ కారిడార్‌ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే నిర్మాణం చేపట్టేలా కేంద్రం ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నిరంతరాయంగా రవాణా సదుపాయం ఉండేలా టైగర్ రిజర్వ్ మీదుగా మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు నాలుగు వరుసల ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదనలను ఆమోదించాలని కోరుతూ వినతిపత్రం అందించారు.

**రాహూల్ తో భేటీ..**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి న్యూఢిల్లీలో బిజీబిజీగా ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో వరుస భేటీలు అవుతున్నారు. మొదటగా ఉదయం 11 గంటలకు పార్లమెంట్ లో ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు హాజరుకావాలని ఆహ్వానించారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు హాజరుకావాలని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.. పార్లమెంట్ లో కేంద్ర మంత్రిని సీఎం కలిశారు. ఈ సందర్భంగా సమ్మిట్ లో ఆవిష్కరించనున్న విజన్ డాక్యుమెంట్ గురించి కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్ రెడ్డి, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీ కృష్ణ, అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్కు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను ఆహ్వానించారు. పార్లమెంట్‌లో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను, కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రి విడివిడిగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులకు 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్' లక్ష్యాలను వివరించారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించి.. ఆహ్వాన పత్రికను అందించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీలు, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ భేటీలో ఉన్నారు.

### నా మాటలు వక్రీకరించారు:

## సీఎం రేవంత్ రెడ్డి

**దశ, హైదరాబాద్:**

ఉత్తర భారతదేశంలో బీజేపీ తనను పాప్యులర్ చేస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను ఆయన కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం తన నేతృత్వంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిన్న డీసీసీ అధ్యక్షుల సమావేశంలో తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.హిందూ సమాజం వంటిదే కాంగ్రెస్ పార్టీ అని అంతర్గతంగా జరిగిన కార్యక్రమంలో తాను పేర్కొన్నానని ఆయన అన్నారు. పార్టీ నేతగా ఎలా పని చేయాలనే అంశాన్ని వివరిస్తున్న క్రమంలో తాను చేసిన వ్యాఖ్యలపై విమర్శలు చేయడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ డిపాజిట్ కోల్పోయిందని, ఆ ఆవేదనతోనే తన వ్యాఖ్యలను వివాదాస్పదం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన అంశాలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.హిందూ మతంలో కోట్లాది మంది దేవతలు ఉన్నారని, వివాహం కానివారికి హనుమంతుడు, రెండు పెళ్లిళ్లు చేసుకునేవారికి మరొక దేవుడు, మద్యపానం చేసేవారికి ఇంకొక దేవుడు ఉన్నారని, అదేవిధంగా మల్లమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ వంటి దేవతలు కూడా ఉన్నారని డీసీసీ అధ్యక్షుల సమావేశంలో ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. కల్లు పోసి, కోడిని బలిచ్చే వారికి ఒక దేవుడు, పప్పన్నం తినేవారికి సైతం ఒక దేవుడు ఉన్నారని, మనకు అన్ని రకాల దేవుళ్లు ఉన్నారని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నా కొడుకు జయంతి, వర్ధంతిలకు అడ్డుపడుతున్నారు

**శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మ**

**దశ, హైదరాబాద్:** శ్రీకాంత్ చారి పదహారోవ వర్ధంతి రోజు శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీ జిల్లా మంత్రులపై , స్తానిక ఎమ్మెల్యే పై సంచలన కామెంట్ చేశారు. టీఆర్ఎస్ పార్టీ హయాంలో శ్రీకాంత్ చారి వర్ధంతి కానీ జయంతి కానీ బాగా చేసారు. కొన్ని పరిస్థితుల వల నేను కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యాను. గత మూడు సంవత్సరాల నుండి కాంగ్రెస్ నాయకులు పట్టించుకోవడం లేదు. సొంత నియోజకవర్గంలో విగ్రహాలు పెట్టొద్దు, జయంతి లు , వర్ధంతులు చేసుకోవద్దు అని కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నరని ఆరోపించారు. శ్రీకాంత్ చారి ఆత్మబలిదానం వల్ల వచ్చిన తెలంగాణ లో జిల్లా కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యే బుగ్గ కారులలో తిరుగుతూ మూడు సంవత్సరాల నుండి విగ్రహాలు పెట్టకుండా , వర్ధంతి, జయంతి చేసుకోకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయాన్ని అంత రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా. జిల్లా మంత్రులు , నియోజవర ఎమ్మెల్యే నన్ను చాలా ఇబ్బందులు పెడుతున్నాడు.. నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను ఎందుకు నన్ను ఇబ్బంది పెడుతున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ చేయబట్టి నేను మోసపోయా .. ఉత్తమ్ కుమార్ రెడి నా కొడుకు వర్ధంతి నీ నాలుగవ తారీకు పెట్టుకొన్నాడు .. వర్ధంతి కార్యక్రమాన్ని చెడగొట్టినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి , మందుల సామెల్ కు నా నమస్కారాలని అన్నారు

## నా బార్డ్ నిధులతో గోదాములు


**మొదటి పేజీ తరువాయి**

నాబార్డు సహకారంతో 14 గోదాములను రూ.140 కోట్ల రుణాలతో 1.40 లక్షల టన్నుల సామర్థ్యంతో ఉండేలా గోడౌన్ల నిర్మాణం చేపట్టారు.పర్యావరణ అనుకూల పంథాలో వీటి నిర్మాణం ఉంటుంది. అందులోని పంటలకు ఎలుకలు, చీడపీడల బెడద లేకుండా చేసేందుకు గాలి వెలుతురు ఉండేలా స్టోరేజ్ వృథాను నివారించేలా నిర్మిస్తారు. కాగా, 202425 ఏడాది తెలంగాణలో 190 లక్షల టన్నుల ధాన్యంతో పాటు 30 లక్షల టన్నుల మక్కల దిగుబడి వచ్చింది. అలాగే, 28 లక్షల టన్నుల పత్తితో పాటు 20 లక్షల టన్నుల ఇతర పంటల దిగుబడి వచ్చింది. వాటిని నిల్వచేసుకోవడానికి గోదాములు సరిపోవడం లేదు.రైతులు ప్రతి ఏడాది పంటలను నిల్వచేసుకోవడానికి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. గోదాములు అవసరాల మేరకు లేకపోవడంతో పంట తేమ పెరగడం, తడిసిపోవడం, ఎలుకలు, పురుగులు పడుతున్నాయి.ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో తెలంగాణ వ్యాప్తంగా 24.59 లక్షల టన్నుల సామర్థ్యమున్న 253 గిడ్డంగులు ఉన్నాయి. అయితే, అవి సంప్రదాయ నమూనాలో ఉండడంతో, వాటి నిర్వహణలో ఇబ్బందులు వస్తున్నాయి.

## టీచర్లకు ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్

**మొదటి పేజీ తరువాయి**

సాకులు చెప్పి కోర్టుల్లో కేసులు వేసే అవకాశం ఉన్నందున.. నెల రోజుల గడువు తర్వాత షోకాజ్ నోటీసులు జారీ చేసి విచారణ జరిపి తొలగించాలని నిర్ణయించారు. తొలగింపు వివరాలను గెజిట్‌లో కూడా ప్రచురించాలని ఆదేశించారు. గత ఆగస్టు నుంచి అమలులో ఉన్న విధానం ద్వారా టీచర్లు పాఠశాలకు వచ్చిన, వెళ్లిపోయిన సమయం కచ్చితంగా నమోదవుతోంది. ఇప్పటివరకు కేవలం హాజరు అయ్యారా లేదా అనే దానిపైనే దృష్టి పెట్టగా.. ఇకనుంచి ఆలస్యంగా వచ్చే ఉపాధ్యాయులపైనా చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. అమలుతో కొంత ఆలస్యంగా వస్తా.., ముందుగా వెళ్తా.. అని అడిగే మొహమాటాలు హెచ్ఎంలకు తప్పాయని, భవిష్యత్తులో సమయపాలనపై మరింత పకడ్బందీగా చర్యలు ఉంటాయనే భావన ఉపాధ్యాయుల్లో ఏర్పడిందని గెజిటెడ్ హెచ్ఎంలు చెబుతున్నారు.దీర్ఘకాలిక సెలవులు తీసుకొని, వాటిని పొడిగించుకోకుండా ఒకటి, రెండేళ్ల పాటు విధులకు హాజరు కాని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. ఎక్కువగా విదేశాల్లోని తమ పిల్లలు లేదా



భాగస్వాముల వద్దకు వెళ్లేందుకే ఈ సెలవులు తీసుకుంటున్నారు. అలాంటి వారిని గత రెండేళ్లలో సుమారు 50 మందిని విద్యాశాఖ ఉద్యోగం నుంచి తొలగించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని దాదాపు 24 వేల పాఠశాలల్లో 1.15 లక్షల మంది టీచర్లు పనిచేస్తుండగా.. వీరిలో 6,100 మంది డిప్యుటేషన్లపై ఇతర విభాగాల్లో ఉన్నారు. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవుతున్న మిగిలిన ఉపాధ్యాయులను కూడా గుర్తించి తొలగింపు చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు డీఈవోలను ఆదేశించారు. ఈ కొత్త నిబంధనల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు, హాజరు మెరుగుపడుతుందని విద్యాశాఖ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..





## తార్నాక సికింద్రాబాద్ లో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

**దశ, ఓయూ:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళను అవమాన పరుస్తూ,హిందూ సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తీక చంద్ర రెడ్డి తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి వాక్యాలను నిరసిస్తూ బిజెపి పార్టీ రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్ అసెంబ్లీ ఆధ్వర్యంలో తార్నాక చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి బీజేపీ నాయకులు CM రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా పోలీసులు వచ్చి అడ్డుకొని దిష్టిబొమ్మను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కార్తీక రెడ్డి మాట్లాడుతూ సీఎం వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు రవి ప్రసాద్ గౌడ్, పోచయ్య యాదవ్ వీరన్న, వెంకటేష్ గౌడ్, ఉపేందర్, నరేష్, హరి అనిత, శారద మల్లేష్, సౌందర్య తదితరులు ఉన్నారు.


# అభ్యర్థుల పరేషాన్!

- ఎవరైతే ఏంటి.. గెలిచి రండి
- ఎవరికీ సపోర్టు చేయలేక చేతులెత్తేస్తున్న ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు
- వాళ్ళ కోసం కష్టపడాలి.. మాకోసం మొహం చాటేస్తారా ?
- జిల్లాలో ఎవరికి వారుగా నామినేషన్లు వేస్తున్న వైనం
- అన్ని పార్టీలకు తలనొప్పిగా రెబల్స్ నామినేషన్లు
- ఒప్పించలేక తలలు పట్టుకుంటున్న మండల స్థాయి నేతలు
- అయోమయంలో అభ్యర్థులు, దిగువ శ్రేణి కార్యకర్తలు

**దశ, కోదాడ:** గ్రామ పంచాయితీ ఎన్నికల పోరులో పోటీ చేస్తున్న, చేయాలనుకుంటున్న అభ్యర్థులంతా పరేషాన్ గా ఉన్నారు. ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చినప్పుడు కుటుంబాలను వదిలి కష్ట పడితే పంచాయతీ ఎన్నికల్లో మాత్రం జిల్లా లోని ఎమ్మెల్యే లు, ఎంపిలు, నియోజకవర్గ ఇంచార్జీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు స్పష్టమైన భరోసా కల్పించలేక పోతున్నారని అన్ని పార్టీల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నామమాత్రంగా సమావేశాలు నిర్వహించి గ్రామాల్లోని మాట్లాడుకోండి అంటూ ఉచిత సలహాలు ఇవ్వడం పట్ల తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. ఎవరైతే ఏంటి.. గెలిచి రండీ అంటూ చేతులెత్తేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో ఇప్పటికే నామినేషన్ల పర్వం ముగించింది. మూడు దశల్లో ఎన్నికలు జరుపుతున్న ఎన్నికల కమిషన్ ఇప్పటికే మొదటి దఫా నామినేషన్ల ప్రక్రియ ముగిసి రెండోదఫాను ప్రారంభించింది. కానీ ఇప్పటికి అన్ని పార్టీల్లో అభ్యర్థులు ఫైనల్ కాకపోవడం, ఎక్కువ సంఖ్యలో నామినేషను వేయడం అన్ని పార్టీలను కలవరపెడుతోంది. ఎవరితో మేమెందుకు బద్నాం కావాలి అనుకోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు చేతులు దులుపు కొని మండల స్థాయి నేతలకు తలనొప్పులు తెచ్చిపెట్టారు. సర్పంచ్ గా, వార్డు సభ్యులుగా పోటి చేస్తున్న పెద్దల తీరుపై తీవ్రంగా తప్పుబడుతున్నారు. అభ్యర్థులను ఒప్పించి, పోటీ ఎక్కువగా ఉంటే మరో ఎన్నికల్లోనో లేదా నామినేటెడ్ పోస్టుల్లోనో భర్తీ చేస్తామని భరోసా ఇవ్వలేక పోతున్నారు. రూ లక్షలు ఖర్చు చేసి ఎన్నికల్లో నిల్చుంచే సొంత పార్టీ లోనే వ్యతిరేకత ఎక్కువగా కనిపించే పరిస్థితులు సూర్యాపేట జిల్లాలో అధికంగా కనిపిస్తున్నాయి. దీనిని అరికట్టేందుకు ప్రధాన పార్టీల పెద్దలు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల అభ్యర్థులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

### వాళ్ళ కోసం కష్టపడాలి.. కానీ వారు బద్నానం కావొద్దు..

అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చి నప్పుడు ఆయా పార్టీల తరుపన పోటీ చేస్తున్న అభ్యర్థుల కోసం కష్టపడాలి. కుటుంబాలను, సంసార్ధాలను వదులుకొని సొంత డబ్బులు ఖర్చు చేసుకుంటూ అనుచరులకు ఖర్చు పెడుతూ తిరగాలి. మా అభ్యర్థిని గెలిపించండి అంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకోవాలి. అవసరమైతే మందు, విందులు ఏర్పాటు చేసి గెలిపించుకోవాలి. తీరా సర్పంచ్ ఎన్నికలు వచ్చాక మేము పోటీచేస్తున్నాం. మాకు మా గ్రామంలో మంచి పేరుంది. తప్పకుండా గెలిచి వస్తామంటే మీ మండల స్థాయి లీడర్ల వద్ద. లేదా గ్రామ స్థాయి లీడర్ల వద్ద తేల్చుకోండి అంటూ ముఖం పైనే చెప్పేయడం పట్ల పంచాయితీ ఎన్నికల్లో బరిలో నిలుస్తున్న అభ్యర్థులు ఎమ్మెల్యేలు, ఎంపిలు, జిల్లా పార్టీల అధ్యక్షుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాళ్ళు పదవుల్లో ఉండాలి. లేదా వాళ్ళ కుటుంబ సభ్యులు పదవుల్లో ఉండాలి కానీ మేము ఉండకూడదన్న రీతిలో వారి వ్యవహార శైలి ఉండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




### అన్ని పార్టీలను కలవరపెడుతున్న నామినేషన్లు...

జిల్లాలో వేసిన, వేస్తున్న అభ్యర్థుల నామి నేషన్ లను అన్ని పార్టీలను కలవర పెడుతున్నాయి. ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో తీవ్రంగా ఉంది.ఒక్కో గ్రామంలో వార్డుల్లో పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు అవుతున్నాయి. ఈ నామినేషన్ లు మండల స్థాయి నేతలకు తలనొప్పిగా మారుతోంది. గ్రామాల్లో వాళ్లే బద్నాం కావాల్సి వస్తోందని మండల స్థాయి లీడర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక తలనొప్పిగా మారు తొందని వారు అంటున్నారు.

రెబల్స్ బేడదతో తామే రాజకీయాల నుంచి తప్పుకుంటామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికల పోరులో పోటీ చేస్తున్న, చేయాలనుకుంటున్న అభ్యర్థులంతా పరేషాన్ గా ఉన్నారు. ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చిన ప్పుడు కుటుంబాలను వదిలి కష్ట పడితే పంచాయతీ ఎన్నికల్లో మాత్రం జిల్లా లోని ఎమ్మెల్యేలు, ఎంపి లు, నియోజకవర్గ ఇంచార్జీ లు, పార్టీ జిల్లా అధ్యక్షులు స్పష్టమైన భరోసా కల్పించలేకపోతున్నారని అన్ని పార్టీల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నామ మాత్రంగా సమావేశాలు నిర్వహించి గ్రామాల్లోని మాట్లాడుకోండి అంటూ ఉచిత సలహాలు ఇవ్వడం పట్ల తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. ఎవరైతే ఏంటి.. గెలిచి రండీ అంటూ చేతులెత్తేస్తున్నారు.

### అయోమయంలో కార్యకర్తలు.. దిగువ శ్రేణి నేతలు

పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో అధిక సంఖ్య లో నామినేషన్లు వేస్తుంద టంతో ఎవరి వైపు ఉండాలో తెలియక అన్ని పార్టీల్లో దిగువ శ్రేణి నేతలు, కార్యక ర్తలు అయోమయానికి గురవుతున్నారు. పంచాయితీ ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నప్పటికి అభ్యర్థుల సాదాకబాధాకాలు పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటి కైనా ఎమ్మెల్యేలు, నియోజకవర్గం ఇంచార్జీ లు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీలు జోక్యం చేసుకొని రెబల్స్ బెడద తలెత్తకుండా చూడాలని అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

- కోటమర్తి, చౌళ్లరామారం క్లస్టర్లలో పర్యటన
- ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికారులు



**దశ, అడ్డగూడూరు:** రెండవ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా అడ్డగూడూరు మండలంలో ఎన్నికల సందడి మొదలైంది. బుధవారం నాడు జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మండలంలోని పలు నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని కోటమర్తి మరియు చౌళ్లరామారం క్లస్టర్లలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆయన సందర్శించారు. అక్కడ అభ్యర్థుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను, రికార్డులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని, నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంట స్థానిక ఎంపీడీవో శంకరయ్య, ఇతర మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరాటే సర్టిఫికెట్ల కోసమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలకు ఉపయోగపడుతుంది

- షోట్ కాన్ కరాటే అసోసియేషన్ దూ ఇండియా ఫౌండర్ మల్లికార్జున్ గౌడ్



**దశ, ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని టిఆర్ఆర్ హై స్కూల్ లో కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విక్టరీ షోటో కాన్ కరాటే అసోసియేషన్ దూ ఇండియా ఫౌండర్, మల్లికార్జున్ గౌడ్ హాజరయ్యారు. సీనియర్ కరాటే మాస్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కరాటే విద్యార్థులకు వారి యొక్క ప్రతిభ ఆధారంగా బెల్టులు ప్రధానం చేసి సర్టిఫికెట్లు అందజేశారు. దాదాపు 100 మంది విద్యార్థులకు నూతన బెల్టులతోపాటు,ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. నిత్యం కరాటే సాధన చేయడంతో విద్యార్థులలో శారీరక శక్తితో పాటు, మానసిక ధైర్యంతో పెరుగుతుందని, కరాటే సర్టిఫికెట్ల కోసమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కరాటే తో ఆత్మరక్షణ, మానసిక, శారీరక శక్తి, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కరాటే లో విద్యార్థులు జాతీయస్థాయిలో కూడా అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు వెంకటేష్, మహేష్, జస్వంత్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నాడి శాంతమ్మకి నివాళులు అర్పించిన టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు



**దశ, రాజన్న సిరిసిల్ల జిల్లా:** తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షులు అన్నాడి నరేందర్ రెడ్డి నానమ్మ అన్నాడి శాంతమ్మ ఇటీవల మరణించారు. బుధవారం దశ దినకర్మ రోజు సందర్బంగా వారి స్వగ్రామం గన్నేరువరం మండలం చొక్కారావుపల్లి గ్రామంలో వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించిన టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు & వేములవాడ నియోజకవర్గ అడాహాక్ కమిటీ సభ్యులు మోతె రాజిరెడ్డి.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు అన్నాడి నరేందర్ రెడ్డి,కిరణ్,ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల కష్ట సుఖాలలో తోడు నీడ లాగా ఉంటా

### మీతోనే నేను నా ప్రయాణం బల్లూరి స్నేహ దుర్గయ్య



**దశ, కోదాడ:** కోదాడ మండలం గణపవరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బల్లూరి స్నేహ దుర్గయ్య ఎన్నికల బరిలో నిలిచారు.బల్లూరి స్నేహ దుర్గయ్య B.Sc (బయోటెక్నాలజీ), M.Sc (సైకాలజీ) విద్యార్హతలు కలిగి ఉన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో గత కొన్ని సంవత్సరాలుగా చురుకుగా పాల్గొంటున్న స్నేహ దుర్గయ్యకు గ్రామంలోని ప్రతి కుటుంబం సమస్యలు సుపరిచితంగా ఉన్నాయని తెలిపారు.1999లో వారి కుటుంబానికి గ్రామ విద్యా కమిటీ చైర్మన్‌గా అవకాశం లభించగా, ప్రభుత్వ నిధులతో ఎస్సీ కాలనీలో పాఠశాల భవనం నిర్మించారు. దీనివల్ల గ్రామంలోని నిరుపేద విద్యార్థులకు విద్యా అవకాశాలు మెరుగయ్యాయి. 2010లో వారి అత్తగారి స్మారకార్థంగా గ్రామ తాగునీటి సమస్య పరిష్కారానికి బోరు వేయించి, మోటార్ ఏర్పాటు చేసి, పైప్‌లైన్ పనులు పూర్తి చేయడంతో పాటు వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించారు. దీంతో గ్రామంలోని ప్రతి ఇంటికి శుభ్రమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది. 2012 నుంచి కోదాడలోని ఆస్క సంస్థ ద్వారా నిరుపేద విద్యార్థులకు ఉచిత పోటీ పరీక్షల శిక్షణ అందిస్తూ, ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నారు. అలాగే గణపవరం గ్రామ చెరువు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ఎస్టిమేట్లు, డిజైన్లు, సాంకేతిక సహకారం అందించారు. ప్రస్తుతం గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా చేపడుతున్న దేవాలయ ముఖద్వార నిర్మాణానికి ఆర్థికంగా తోడ్పడటంతోపాటు టెక్నికల్ సపోర్ట్ అందిస్తున్నారు. గ్రామాభివృద్ధి, విద్య, మౌలిక సదుపాయాల విస్తరణలో తన వంతు పాత్ర పోషిస్తానని ఈ సందర్భంగా బల్లూరి స్నేహ దుర్గయ్య తెలిపారు. గణపవరం గ్రామాభివృద్ధికి ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని ఆమె పేర్కొన్నారు.

## మింగడానికి మెతుకు లేదు కానీ.. మీసాలకు సంపంగి నూనె

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు పై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శలు



**దశ, హైదరాబాద్:** మింగడానికి మెతుకు లేదు కానీ.. మీసాలకు సంపంగి నూనె అన్నట్టుంది రేవంత్ రెడ్డి తీరు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూ లా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని అన్నారు.ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి గారు.. కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేకపోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడైపోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సాధించిన ఘనత అని నిలదీశారు. అడుగడుగునా యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.రేవంత్ రెడ్డి గారూ.. మీ చేతగానితనంతో విద్యార్థుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని ఆగం చేయకండి అని హరీశ్‌రావు హితవుపలికారు. ఇప్పటికైనా ప్రగల్భాలు మాని.. విద్యార్థులకు కడుపునిండా మంచి భోజనం పెట్టండని సూచించారు.మింగడానికి మెతుకు లేదు కానీ.. మీసాలకు సంపంగి నూనె అన్నట్టుంది రేవంత్ రెడ్డి గారి తీరు. ఓయూ లా కాలేజీ మెస్ లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోంది.

## రైల్వే పట్టాలపై నాటు బాంబుల కలకలం



- నాటు బాంబును కొరికిన కుక్క
- కుక్క అక్కడికక్కడే మృతి
- విచారణ చేపట్టిన పోలీసులు
- ఆందోళనకు గురైన ప్రయాణికులు

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ఫారం పక్కన రైల్వే పట్టాలపై బుధవారం నాటు బాంబు పేలుడు ఘటన కలకలం రేపింది. ఈ బాంబును కొరికిన కుక్క అక్కడికక్కడే మృతి చెందింది. పేలుడు సంఘటనతో రైల్వే ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. పేలుడు ఘటన పోలీసుల దృష్టికి పోవడంతో వారు వెంటనే రంగంలోకి దిగి రైల్వే స్టేషన్ ను డాగ్ స్క్వాడ్ తో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అంతేకాకుండా పేలుడు దాటికి కుక్క మృతి చెందడంతో పోలీసులు సమగ్ర విచారణను సైతం చేపట్టారు. చివరిగా అది నాటు బాంబు అని తేలడంతో ఇటు ప్రయాణికులు అటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. జంతువులను వేటాడడానికి ఉపయోగించే బాంబులని తేల్చారు.

గుర్తుతెలియని వ్యక్తులు నాటుబాంబులతో కూడిన సంచిని పెంటకుప్పలో పడి వేయడం వల్ల అది గమనించిన ఒక ఊర కుక్క మూటతో ఉన్న సంచిని రైల్వే పట్టాల దగ్గరకు తీసుకువచ్చి సంచిని తెరిచి అందులో ఉన్న ఒక బాంబును కొరకడంతో పేలుడు దాటికి కుక్క అక్కడికక్కడే మృతి చెందిందని అధికారులు వివరించారు. ఈ సంఘటనపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటన జారీ చేశారు. అంతేకాకుండా ఈ ఘటనపై సోషల్ మీడియాలో ఎలాంటి తప్పుడు ప్రచారాలు చేయవద్దని హెచ్చరించారు. ఏది ఏమైనప్పటికీ రైల్వే పట్టాలపై బాబు పేలి కుక్క మృతి చెందిందని ప్రచారం జరగడంతో ప్రయాణికులు ప్రజలంతా ఆందోళనకు గురయ్యారు. ఎస్పీ ప్రకటనతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు.



## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి పెద్దరావుల జంగయ్య పదునేట్టంపడి మహాపడి పూజ

**దశ, ఇబ్రహీంపట్నం:** కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి పదునేట్టంపడి మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండలం, నాగన్ పల్లి గ్రామం కాలభైరవ దేవాలయం ఆవరణలో పెద్దరావుల జంగయ్య 18వ మెట్ మహాపడి పూజ కార్యక్రమాని వేణుగోపాల్‌రెడ్డి, ముదిగొండ అజయ్, ఈదులకంటి గోపాల కృష్ణగౌడ్, ఎల్లంకి మల్లేష్, రాజారాం, కిషన్ గురుస్వాముల ఆధ్వర్యంలో వారి కరకమలములచే కన్నుల పండుగగా అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామల గురుస్వాములు వారి శిష్య బృందలు అధికసంఖ్యలో హాజరై.. అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాని విజయవంతం చేశారు.

# ఎస్పీ బాలు విగ్రహం ఏర్పాటు చేయడంపై వివాదం

**దశ, హైదరాబాద్:** తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఆవిష్కరణకు ముందే వివాదం మొదలైంది. ఈ నెల 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రవీంద్రభారతి ప్రాంగణంలో గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందులో భాగంగా నటుడు శుభలేఖ సుధాకర్‌తో పాటు కమిటీ సభ్యులతో కలిసి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం నాడు రవీంద్ర భారతిలో విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించారు.లెజెండరీ సింగర్ ఎస్పీ బాలు విగ్రహం రవీంద్రభారతిలో ఏర్పాటు చేయడంపై వివాదం మొదలైంది. "రవీంద్రభారతి ప్రాంగణంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఎందుకు?" అని తెలంగాణ ఉద్యమకారుడు పృథ్వీరాజ్ ఈ విగ్రహ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే అంశంపై పృథ్వీరాజ్ మాట్లాడుతుండగా.. అక్కడికి చేరుకున్న సినీ నటుడు శుభలేఖ సుధాకర్ ఆయన మాటలను అడ్డుకుని వారించే ప్రయత్నం చేశారు. తనను అడ్డుకోవడానికి మీరు ఎవరు, మీకు ఏం హక్కు ఉందని ఉద్యమకారుడు ప్రశ్నించారు. కెమెరా ఎందుకు లాక్కుంటున్నారు, భావ ప్రకటనా స్వేచ్ఛ అందరికి ఉంటుందని, ఇలా



కెమెరాలు లాక్కుని, మాట్లాడకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. శుభలేఖ సుధాకర్ సర్దిచెప్పే ప్రయత్నం చేయగా వారి మధ్య కాసేపు వాగ్వాదం జరిగింది. ఇందుకు సంబంధించిన విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో ఏర్పాటు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ వారి విగ్రహాలు ఎందుకు అని ప్రశ్నిస్తూ.. ఎస్పీ బాలు తెలంగాణ వ్యతిరేఖి అని సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు పదేళ్ల కిందట తెలంగాణ గీతాన్ని ఆలపించే గౌరవం ఆయనకు ఇవ్వగా అందుకు ఎస్పీ బాలు నిరాకరించారని పృథ్వీరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిందన్న లైన్లను పాట నుంచి తొలగించాలని, అప్పుడే పాడతానని చెప్పిన బాలు విగ్రహాన్ని తెలంగాణలో ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని పృథ్వీరాజ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు పృథ్వీరాజ్ మరిన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్పీ బాలు విగ్రహాన్ని తెలంగాణలో పెట్టాల్సిన అవసరం లేదని, తెలంగాణ రాష్ట్రంలో పుట్టిన ఎందరో ప్రముఖులు ఉన్నారని, ముందుగా వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని పాడేందుకు నిరాకరించిన వ్యక్తి ఎస్పీ బాలు విగ్రహం ఇక్కడ అవసరం లేదన్నారు.తెలంగాణలోని సిరిసిల్లకు చెందిన పైడి జయరాజ్ జాతీయ స్థాయిలో 8 భాషల్లో సినిమాలు చేశారు.

ప్రభాకర్ రెడ్డి లాంటి వ్యక్తి తెలంగాణకు సినిమా వాళ్లు వస్తే తన భూములు దానం చేశారని గుర్తుచేశారు.జానపద సినిమాలతో ఖ్యాతిగాంచిన కత్తికాంతారావు,ముచ్చర్లసత్యనారాయణ,వరంగల్ శంకర్, సారంగపాణి, గద్దర్ లాంటి వారి విగ్రహాలు పెట్టడానికి బదులుగా ఏపీకి చెందిన వారి విగ్రహం ఏర్పాటు చేయడం సరికాదని, దీనిపై పోరాటం చేస్తామని ఉద్యమకారుడు పృథ్వీరాజ్ స్పష్టం చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, పైడి జయరాజ్ లాంటి తెలంగాణ ప్రముఖుల విగ్రహాలు పెడితే మంచిదన్నారు. ఎస్పీ బాలు లగడిపాటి లాంటి వ్యక్తి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎందరో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించారని, ఈ గడ్డమీద పుట్టిన, ఈ ప్రాంతానికి చెందిన ప్రముఖుల విగ్రహాలు ఆవిష్కరించాలన్నారు. డిసెంబర్ 14న చేయనున్న ఎస్పీ బాలు విగ్రహ ఆవిష్కరణను అడ్డుకుని తీరాలని ఉద్యమకారుడు పిలుపునిచ్చారు.

## పోటీ పరీక్షలపై అవగాహన పెంచుకోవాలి: ఓయూ వీసి



**దశ, ఓయూ:** సివిల్స్, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలపై రాష్ట్రంలో ఖ్యాతిగాంచినసబ్జెక్టునిపుణులచేఉస్మానియాయూనివర్సిటీసివిల్‌సర్వీస్ అకాడమీలో ఈ నెల 5న అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్ను బుధవారం ఓయూ వీసీ ప్రొ కుమార్ మొలుగరం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ, అనుబంధ కాలేజీల విద్యార్థులు ఈ సదస్సుకు హాజరై జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలపై అవగాహనను పెంచుకోవాలన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వర్రావు మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో కీలకమైన సబ్జెక్టులపై నిష్ణాతులైన, అశోక్ నగర్ లో ప్ర ఖ్యాతిగాంచిన ఫ్యాకల్టీచే అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కావునా విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనీ కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ నరేష్రెడ్డి, ఓఎస్టీ ప్రొ జితేంద్రనాయక్, కోఆర్డినేటర్ డా. విజయ్కుమార్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల రెండవ జాబితా

**దశ, ఇబ్రహీంపట్నం:** నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల రెండవ జాబితాను 26 మంది అభ్యర్థులతో నియోజక వర్గ ఇన్ ఛార్జి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రకటించారు.

**అబ్దుల్లాపూర్ మెట్ మండలం**
- బండరావిరాల -కందికంటి విజయకుమార్
- బలిజగూడ - తంగడిపల్లి రాణి వెంకటేశ్
- బాటసింగారం - యెర్రవెల్లి గౌరీశంకర్
- లష్కర్ గూడ - సీక సాయికుమార్ గౌడ్

**ఇబ్రహీంపట్నం మండలం**
- ఉప్పరిగూడ - బోసుపల్లి శ్రీవాణి నందకుమార్
- పోల్కంపల్లి - పూల శ్రీనివాస్ ముదిరాజ్
- నెర్రెపల్లి - బొడ్డు లక్ష్మిశ్రీకాంత్ రెడ్డి
- నాగన్ పల్లి - దుర్గని సమీనా రాజు

**యాచారం మండలం**
- చౌదర్ పల్లి - జుట్టు శ్రీశైలం
- కొత్తపల్లి - చిక్కుడు స్వాతినా గుండాలు
- మల్కీజ్ గూడెం - డేరంగుల శంకర్
- నల్లవెల్లి - జాటోత్ లచ్చిరాం నాయక్
- నానక్ నగర్ - సంగెం కవిత మహేందర్
- తక్కల్లపల్లి - కొండోజు భవాని భూషణ్
- తక్కల్లపల్లి తండా - రమావత్ కౌసల్య అంతిరామ్ నాయక్
- తాడిపర్తి - బైకని జయమ్మ జంగయ్య యాదవ్
- యాచారం - చండూరి మౌనిక జయరాజ్

**మంచాల మండలం**
- మంచాల - గడ్డం పుష్పలత మైసయ్య
- నోముల - బత్తుల శృతి కరుణాకర్ రెడ్డి
- సత్యంతండా - కొర్ర సాగర్ నాయక్
- చీదేడ్ - పంతం నవనీత వెంకటయ్య యాదవ్
- దాద్ పల్లి - నెనావత్ శాంతి రాజు నాయక్
- పటేల్ చెరువు తండా - మెగావత్ నిఖత గణేష్ నాయక్
- తిప్పాయిగూడ - వొట్టి జంగమ్మ మల్లేష్ యాదవ్

# మొదలైన నామినేషన్ల పర్వం మండలంలో రగులుతున్న రాజకీయ వేడి

- *అధికార ప్రతిపక్ష పార్టీలకు రెబల్స్ దడ – అభ్యర్థుల ఎంపికలో ప్రధాన పార్టీల తర్జనభజన*

**దశ,అడ్డగూడూరు:** మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదలయ్యాక రాజకీయ రంగం కమ్ముకొంది. మొదటి రోజే భారీ స్థాయిలో నామినేషన్లు దాఖలయ్యాయి. మండల రాజకీయాల్లో ఊపిరి పీల్చుకోనీయని ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటుండటంతో అధికారపార్టీ సహా ప్రధాన రాజకీయ పార్టీలు అప్రమత్తమయ్యాయి. నామినేషన్ల పర్వం మొదలైన దశ నుంచే రెబల్ అభ్యర్థుల ఎంట్రీ పార్టీలకు కష్టాలు తెస్తోంది.

**రెబల్‌ల దడతో అధికార పార్టీలకు టెన్షన్**

అభ్యర్థుల ఎంపికలో పార్టీలు తర్జనభజన పడుతున్నాయి. అధికారపార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా అసంతృప్త నేతలు స్వతంత్రంగా బరిలోకి దిగుతుండటంతో పార్టీ నాయకత్వం ఆందోళన చెందుతోంది. ఇంతవరకు సమీకృతంగా ఉన్న స్థానిక నాయకత్వం నామినేషన్ల దశలో విభేదాలను బయటపెడుతోంది.

**మండలం మొత్తం మీద భారీగా నామినేషన్లు**


అడ్డగూడూరు మండలం మొత్తం మీద ఈసారి భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యాయి.సర్పంచ్ పదవులకు 20 నామినేషన్లు వార్డు సభ్యులకు 40 నామినేషన్లు. ఈ సంఖ్యలు స్థానిక రాజకీయాల్లో పోటీ ఎంత తీవ్రంగా మారిందో స్పష్టంగా చూపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో ఇద్దరు-ముగ్గురు కాకుండా నలుగురు-ఐదుగురు కూడా బరిలోకి దిగడం హాట్ టాపిక్‌గా మారింది.

**గ్రామస్థాయి రాజకీయాల్లో రచ్చ**

ప్రతి గ్రామంలో వేర్వేరు వర్గాలు, మద్దతుదారులు, నేతల సమీకరణాలు కొత్త సమీకరణాలకు దారి తీస్తున్నాయి. అభ్యర్థుల ప్రచారం మొదలైన నేపథ్యంలో గ్రామాల్లో వాతావరణం వేడెక్కుతోంది. నామినేషన్ల రద్దు, ఉపసంహరణ చివరి తేదీల దిశగా పోటీలు ఇంకా తీవ్రతరం కానున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అడ్డగూడూరు మండలంలోని ఎన్నికల దశ ఆసక్తిని రేపుతోంది. ఎవరు బరిలో కొనసాగుతారు? ఎవరు ఉపసంహరణ చేస్తారు? పార్టీల సమీకరణాలు ఎలా రూపుదిద్దుకుంటాయి? అన్న ప్రశ్నలతో ప్రజల్లో చర్చలు మొదలయ్యాయి. మొత్తం మీద అడ్డగూడూరు మండలంలో నామినేషన్ల ప్రారంభం నుంచే ఎన్నికల పర్వం ఉత్కంఠభరితంగా మారి, రాబోయే రోజుల్లో ఇంకా ఆసక్తికర మార్పులు చోటు చేసుకోవడం ఖాయం.

# పంచాయితీ సిత్రాలు..తండ్రి కొడుకుల మధ్య పోటీ

**దశ, హైదరాబాద్:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పలు ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కొన్ని గ్రామాల్లో సర్పంచ్ పదవులను వేలం వేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం ఈ వేలం నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో బంధువులు, స్నేహితులు పోటీ పడుతున్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సిలింగాపుర్ గ్రామంలో తండ్రీకొడుకులు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ పడుతుండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.గ్రామంలో సర్పంచ్ స్థానానికి తండ్రి మానెగళ్ల రామకృష్ణయ్య, కుమారుడు వెంకటేశ్ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ గ్రామంలో 1,563 మంది ఓటర్లు ఉన్నారు. ఇక్కడ సర్పంచ్ స్థానానికి మొత్తం 10 నామినేషన్లు దాఖలయ్యాయి.నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ పంచాయతీలో కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణం, గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేయాలని నిర్ణయించారు.వేలం వేయగా సర్పంచ్ పదవిని రూ. 73 లక్షలకు మహమ్మద్ సమీనా ఖాసీమ్ అనే మహిళ దక్కించుకున్నారు.జగిత్యాల జిల్లా




మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలోనూ వేలం పాటలో ఒక వ్యక్తి సర్పంచ్ పదవిని దక్కించుకోగా, గ్రామస్తులు కొందరు సర్పంచ్ వేలంపై పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనకు సంబంధించి 10 మందిని బైండోవర్ చేసినట్లు తహసీల్దారు తెలిపారు.

## దివ్యాంగులను చిన్న చూపు చూడొద్దు

- *దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి*
- *పిఆర్టియు మండల అధ్యక్షుడు వరకాల పరమేష్*
- *ఘనంగా అంతర్జాతీయ వికలాంగ దినోత్సవం*




**దశ, ఇబ్రహీంపట్నం:** దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మంగళపల్లిలోని భవిత ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల అభ్యాసకులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందించి ప్రత్యేక అవసరాలు అభ్యాసకుల టీచర్ దీప్తిని పిఆర్టియు పట్నం మండల శాఖ పక్షాన సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్టియు ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు వరకాల పరమేష్ ఆధ్వర్యంలో మండలంలో వికలాంగ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. వికలాంగులను చిన్న చూపు చూడొద్దు అందరితో కలిసి గౌరవం గా జీవించేలా చూడాలి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమాన అవకాశాలు అందించడం, అవరోధాలు తొలగించడం, సమాజంలో సమగ్రతను పెంపొందించడం మన బాధ్యత. పాఠశాలలో, ఉద్యోగంలో, రవాణా, సాంకేతికత వంటి అన్ని రంగాల్లో దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం చాలా అవసరం. దివ్యాంగుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించినప్పుడు వాళ్ల జీవితం మాత్రమే కాదు, దేశ అభివృద్ధి కూడా ముందుకు సాగుతుంది. అందరూ సమానంగా, గౌరవంగా జీవించే సమాజాన్ని నిర్మించడం మన అందరి కర్తవ్యమని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమలత విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

- *సింగరేణి జిఎం పర్సనల్ వెల్ఫేర్ కిరణ్ కుమార్*
- *సింగరేణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు*

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించికొని బుధవారం కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగులకు ఆటల పోటీలు సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు, జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ జి.మధురవాణిలు మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా, కొత్తగూడెం ఏరియా సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని ఈ వేడుకలకు సింగరేణి సంస్థ ప్రతీ ఏడాది ప్రత్యేక బడ్జెట్ ను కేటాయిస్తుందన్నారు. సురక్షితమైన సమగ్రమైన సమాజంలో దివ్యాంగులను భాగస్వామ్యం చేయటం అనే నినాధంతో ఈ వేడుకలను



నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయాన్ని అందించాలని కోరారు. అనంతరం దివ్యాంగులకు ఆటల పోటీలు సాంస్కృతిక పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియూసి) అసిస్టెంట్ అసిస్టెంట్‌బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏజీఎం(పర్సనల్)జీవి.మోహన్ రావు, డిజిఎం(పర్సనల్)బి.శివ కేశవ రావు, డివైపిఎంలు జి.హరీష్, కే.సునిల్ కుమార్, సీనియర్ పిఓలు ఎం.మురళి, ఎన్.సుజ్ఞాన్, శాంతి వెల్ఫేర్ డెఫ్ అండ్ డంబ్ ప్రిన్సిపల్ డాక్టర్ క్రిసోలైట్, గౌతమి దివ్యాంగుల స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి, సేవా కొఆర్డినేటర్ సిహెచ్. సాగర్, సింగరేణి సేవా సెక్రెటరీలు అనిత, సేవా సభ్యులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఉపాధ్యాయులు దివ్యాంగులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

- *ఆటల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం*
- *ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ జగన్*

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం (వరల్డ్ డిజేబుల్డ్ డే) సందర్భంగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాలలో ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు బహుమతులు అందజేసి విభిన్న ప్రతిభావంతులైన




విద్యార్థులకు బోధన చేస్తున్న ఉపాధ్యాయులను ఆయాలను ఘనంగా సన్మానించడం జరిగింది. టేకులపల్లి మండల విద్యాశాఖ అధికారి(ఎంఈఓ) అజ్మీర జగన్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను ప్రతి ఒక్కరు ఆదరించి వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని వారికి తోడ్పాటు ఇచ్చి వారికి సమాజంలో సమాన గౌరవంతో ముందుకు తీసుకెళ్లే విధంగా సహకరించాలని సూచించారు. టేకులపల్లి మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కంగల వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సౌజన్యంతో వివిధ ఆటల పోటీల్లో విజేతలైన విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక అవసరాల పిల్లలకు ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరిగింది. విద్యార్థులకు స్వీట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులను, ప్రత్యేక అవసరాల పిల్లలకు సేవ చేసే ఆయాలను ఘనంగా సన్మానించారు. ఎస్ జి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసీం, జిల్లా అధ్యక్షుడు పి.రామకృష్ణారావు, కోశాధికారి సమ్మయ్య, జాయింట్ సెక్రటరీ కే.కళ్యాణి, ఎస్ జి ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ఫౌండర్ లోగాని జ్యోతిరాణి, ప్రతినిధులు చుంచు అంజమ్మ, సీహెచ్.శ్రీనివాసరావు, కార్యక్రమం సూత్ర దారులు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్(ఐ ఈ ఆర్ పి) టీచర్లు రవీందర్ బాబు, నీరజాషారోన్, టేకులపల్లి ప్రభుత్వ హైస్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం.శ్రీనివాసరావు, కోయగూడెం ఆశ్రమ హైస్కూల్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం.నాగేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.కిషోర్ సింగ్, పి ఆర్ టి యు టేకులపల్లి మండల అధ్యక్షుడు మోతిలాల్, బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ఉమా, ఫిజియోథెరపిస్ట్ శ్రీదేవి, టీచర్లు నరేష్, వాలమ్మ, కమల, రంజితాదేవి, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మా , కేర్ టేకర్ లు జే.పద్మ, కమల, ఎండీఎం వర్కర్స్ సునీత, బీబీ, కాంతి, లక్ష్మీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.